రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**దౌల్తాబాద్,మార్చి 06,ప్రభాతవార్త:**

వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు.దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మద్దూర్ మండలం రెనివట్ల గ్రామానికి చెందిన ఎండి కథల్‌హుస్సేన్ అనే వ్యక్తి రేషన్ బియ్యాన్ని అందాజ 10 క్వింటాల్లు టిఎస్ 06యుడి3527 ఆటోలో గోకఫస్లావాద్ గ్రామ సివారులోని న్యూమాస్టర్‌మైండ్ స్కూల్ దగ్గర అక్రమంగా తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు అట్టి వాహనాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి ఆటో డ్రైవర్ ఎండి కథల్‌హుస్సేన్‌పై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.అక్రమాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని కఠిన చర్యలు తప్పవని ఎస్సై రవిగౌడ్ ఈ సంధర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 193 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు

### భూమిపూజ చేసిన నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి

**దౌల్తాబాద్,మార్చి 6,ప్రభాతవార్త:**దౌల్తాబాద్-కోస్గి,రావల్‌పల్లి-దౌల్తాబాద్,దౌల్తాబాద్-మద్దూర్ వరకు మొత్తం 40 కిలోమీటర్ల బీటీ రోడ్ల పనులు ప్రారంభమయ్యాయి.ఈ రోడ్ల విస్తరణ పనులకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి గురువారంరోజు కొడంగల్ కడ అదికారి వెంకట్‌రెడ్డితో కలిసి డబుల్ రోడ్లను 4 లైన్ల రోడ్డు కొరకు దౌల్తాబాద్ నుంచే భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ.. .నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,వెంకట్‌రావ్, వెంకట్‌రెడ్డి, వీరన్న, కోటంరాములు, కె.దస్తప్ప,వెంకట్‌రాములు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణా రైల్వేలైన్ పనులు చేపట్టాలి

### -కేంద్ర మంత్రి బండిసంజయ్‌కు వినతి



కేంద్రమంత్రి బండి సంజయ్‌ను సన్మానిస్తున్న పున్నంచంద్ లాహోటీ

**కొడంగల్,మార్చి6 ప్రభాతవార్త**

వికారాబాద్-కృష్ణ రైల్వేలైన్‌కు సంభందించి సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేసి సత్వరమే పనులు చేపట్టాలని కేంద్ర మంత్రి బండిసంజయ్‌ను కొడంగల్ బీజేపీ సీనియర్ నాయకులు పున్నంచంద్‌లాహోటీ కోరారు.ఈ మేరకు గురువారం ఆయన కేంద్రమంత్రి బండిసంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.అనంతరం వికారాబాద్-కృష్ణ రైల్వేలైన్‌పై కేంద్ర మంత్రికి వినతిపత్రం అందించినట్లు తెలిపారు.వికారాబాద్-కృష్ణ నూతన రైల్వే లైన్ సర్వే నిమిత్తం ఇదివరకే కేంద్రం రూ.70 కోట్లు మంజూరీ చేయగా అదనంగా కేంద్రం నుంచి మరో రూ.50కోట్లు మంజూరీ చేసి సత్వరమే నూతన రైల్వేలైన్ సర్వే పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రికి అందించిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.స్పందించిన కేంద్రమంత్రి నూతన రైల్వేలైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఎల్లికట్ట గ్రామంలో ఘనంగా బొడ్రాయి వేడుకలు

### - హాజరైన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి.



ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి తదితరులు

**షాద్‌నగర్‌రూరల్, మార్చి 6,(ప్రభాతవార్త** : రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలంలోని ఎలికట్ట గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన, కోట మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులుఎమ్మెల్సీని శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బొడ్రాయి ప్రతిష్టాపన, గ్రామదేవల ప్రతిష్టాపనలతో గ్రామాలు చల్లంగా ఉంటాయని,గ్రామాల్లోని ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో ఉంటారని అన్నారు. మన తెలంగాణలో ప్రతి పల్లెలో బొడ్రాయి పండగలను ఎంతో వైభవంగా నిర్వహించ ుకుంటామని, విగ్రహాల ప్రతిష్టపన కార్యక్రమాలో భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందని, ఆ అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెంది శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు సాయి ప్రసాద్ యాదవ్, యాదయ్య, శేరి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పరమేశ్వర్ రెడ్డి, రామస్వామి, నరేష్. మాజీ వార్డు సభ్యులు అశోక్, యాదయ్య, యువ నాయకులు దినేష్ సాగర్, శివ చారి, సుధీర్,గుట్ట రాజు తదితరులు ఉన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

### పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, మార్చి 6. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా గత మూడు రోజులుగా గణపతి హోమం, విగ్రహారాధన, జలాభిషేకం తదితర కార్యక్రమాలను నిర్వహించి గురువారం అమ్మవారి విగ్రహన్ని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా గజస్థంభాన్ని ప్రతిష్టించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి మహిళలు భోనాలతో ఊరేగింపి నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, నాయకులు రాజమల్లారెడ్డి, భాగ్యరెడ్డి, దర్శన్, రఘుపతిరెడ్డి, గ్రామ యాదవ సంఘం సభ్యులుపాల్గొన్నారు

## ఘోర రోడ్డు ప్రమాదం..ఇద్దరు మృతి

***రంగారెడ్డి అర్బన్,మార్చి6,ప్రభాతవార్త:-***

ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్‌రోడ్డు ఎగ్జిట్ నెం.13 సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బొంగుళూరు నుండి తుక్కుగూడ వైపు వెళ్తున్న బ్రిజా కార్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద మొక్కలకు నీరు పోస్తున్న వాటర్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు డ్రైవర్ బత్తిని కృష్ణారెడ్డి (45) తీవ్రంగా గాయపడి హస్తినాపురంలోని అరుణ ఆసుపత్రిలో పొందుతున్నారు.కారులో ప్రయాణి స్తున్న కె. రవీందర్ రెడ్డి (50), వాటర్‌మ్యాన్ రాములు అక్కడికక్కడే మృతి చెందారు.రెండు మృతదేహాలను ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆస్పత్రి లోని మార్చురీకి తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆదిబట్ల సిఐ తెలిపారు.

# ఇరుకు బస్టాండ్‌తో అందరికీ ఇబ్బందులే!

**-ఇరుకు బస్టాండ్‌లో దుకాణ సముదా యాలు**
**-పట్టుమని పదిబస్సులు ఆగలేని దుస్థితి**
**-ఆర్టీసీ తీరును తప్పబడుతున్న ప్రజలు**





ఆమనగల్లు బస్టాండ్ కేంద్రం





స్థలం కొరతతో బారులు తీరి నిలిచిపోయిన ఆర్టీసీ బస్సులు

**ఆమనగల్లు, మార్చి6, ప్రభాతవార్త:** ఆర్టీసీ అధికారులకు ఆదాయంపై ఉన్న శ్రద్ధ సౌకర్యాల కల్పనపై లేకుండా పోయింది. ఆదాయం కోసం వెంపర్లాడుతూ అభివృద్ధిపై ధ్యాస పెట్టలేక పోతున్నది. అభివృద్ధి దేవుడెరుగు ఉన్నకొద్దిపాటి స్థలాలను అద్దెలకు ఇచ్చుకుంటూ ఆదాయం పెంచుకునేందుకు ఉవ్విరూళ ూతుంది. ప్రజాప్రయోజనాల కోసం దాతలు ఆర్టీసీకీ స్థలం దానం చేస్తే వారి ఆశయాలకు తూట్లు పొడుస్తూ నేడు దుకాణాల సముదాయాలను పెంచుకుంటూ ఆర్టీసీ ఇష్టారీతినవ్యవహరిస్తుంది. వివరాలలోకి వెళితే... నాల్గు మండలాలకు ముఖ్యపట్టణంగా పేరుగాంచిన ఆమనగల్లు పట్టణందినదినాభివృద్ధి చెందుతూ నగరాన్ని తలపిస్తుంది.ఆమనగల్లు,మాడ్గుల,తలకొండపల్లి, కడ్తాల మండలాలకు చెందిన ప్రజలు ఆమనగల్లు మండల కేంద్రంతో ఎప్పుడూముడిపడి ఉంటుంది. దీంతోతరచూ వేల సంఖ్యలో ప్రజలు ఆమనగల్లు బస్టాండ్‌ను ఆశ్రయి స్తుంటారు. రద్దీ దృష్ట్యా వివిధ ప్రాంతాల డిపోల ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రయాణికుల అవసరాలను తీరుస్తూ ఆర్టీసీకి ఆదాయం సమకూరుస్తున్నాయి. కాగా కాలనుగుణంగా బస్టాండ్ కేంద్రాన్ని అభివృద్ధి పరుస్తూ ప్రయాణికులకు మెరుగైన సేవలందించాలి కానీ ఆర్టీసీ తీరు అందుకు భిన్నంగా వ్యవహరిస్తూప్రజలనుండి విమర్శలు ఎదుర్కొ ంటున్నది. అసలే ఇరుకుగా ఉన్న ఆర్టీసీ స్థలాన్ని లాభాపేక్షకోసం దుకాణ సముదాయాలు నిర్మిస్తూఅద్దెలత ోఆదాయం పెంచుకుంటుంది. బస్టాండ్ కునాలుగుదిక్కుల దుకాణాలు నిర్మించు కోవడంతో బస్టాండ్ కాస్త ఇరుకుగా మారి పోయింది. వేలకొద్ది అద్దెలుల వసూలు చేస్తూ లక్షలు గడిస్తున్న ఆర్టీసీ మాత్రం ప్రయాణికులకు సౌకర్యాలు కల్పనలో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటుంది. దశాబ్దాల క్రితం దాతల సహకారంతో ఆర్టీసీ బస్టాండ్ నిర్మించింది. కానీ దశాబ్దాల క్రితం నాడు నిర్మించిన కట్టడాలే తప్ప కొత్తగా ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోయింది. వందల సంఖ్యలో బస్సు సర్వీసులు, వేల సంఖ్యలో ప్రయాణికులతో కిటకిటలాడే ఆమనగల్లు బస్టాండ్ విస్తరణకు నోచుకోక పట్టుమని పది బస్సులు వస్తే నిలుపుకునే దుస్థితి ఎదుర్కొంటుంది. స్థల కొరతతో బస్సులు ఒకదానివెనుకఒకటిగా బారులుతీరి నిలబడిపోతున్నాయి. దీంతో ప్రయాణికులు ఉరుకులు, పరుగులుఎడుతూ గందర గోళానికి గుం ాతున్నారు. అంత ేకాకుండా ప్రయాణిక ులకు కావలసిన కూర్చీలు, త్రాగునీరు, క్యాంటీన్ వంటి సౌకర్యాలు కల్పించలేకపోయింది. ఆర్టీసీ స్థలం సరిహద్దు లగుండా చుట్టూ దుకాణాలు నిర్మించి అద్దెలపేరిటనెలకు లక్షల రూపాయాలు గుంజుతున్నారు. అద్దె ఆదాయం రుచి మరగడంతో బస్సులు నిలుపు స్థలంలో కూడా డబ్బాలు వేసి కిరాయిలకు ఇస్తున్నారు. ఎక్కడస్థలం కనిపిస్తే అక్కడ డబ్బాలు వేయడం కిరాయిలకు ఇవ్వడం ఆర్టీసీకి పరిపాటిగా మారి పోయింది. పెరుగుతున్న ప్రయాణ ికులకు అనుగుణంగా సరైన ఫ్లాట్‌ఫారాలు లేక ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. వేసవి వచ్చిందంటే ప్రయాణికులు దాహార్తి తీర్చుకు నేందుకు తిప్పలు పడుతున్నారు. కూర్చోడానికి ప్రయా ణికులకుకుర్చీలు కరువు, నిలబడలేక, కూర్చోలేక ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఆకలి తీర్చుకోవడానికీ కూడా క్యాంటీన్ వసతి లేకుండా పోయింది. అసలే ఇరుకుగా మారిన బస్టాండ్‌లో ప్రైవేటు వాహనాలు గంటల కొద్ది పార్కింగ్ చేస్తూ మరింత ఇబ్బందులుకల్గిస్తున్నారు. విస్తరణకు నోచుకోలేక ోపోవడంతో ఇరుకుగా మారిన బస్టాండ్‌లో పట్టుమని పది బస్సులు ఆగలేని పరిస్థితి ఎదురవుతుంది. దీంతో బస్సులు అందుకోవడంలో ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఆదాయంపై ఉన్న శ్రద్ధ సౌకర్యాలపై కూడా దృష్టి సారించాలని ప్రయాణికులు ఆర్టీసీని ఎండగడుతున్నారు.





## ప్రైవేట్ హాస్పిటల్స్‌లో కొనసాగిన తనిఖీలు..స్పెషల్ డ్రైవ్స్

### .మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి



.మేడ్చల్ జిల్లా ప్రైవేట్ హాస్పిటల్స్‌ను డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి పర్యవేక్షణలో ఆకస్మికంగ సందర్శించి తనిఖీలు చేసిన వైద్యఅధికారుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 6, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగ ఉన్న ప్రైవేట్ హాస్పిటల్స్‌ను తనిఖీలు నిర్వహించటానికి ప్రత్యేక అధికారుల టీమ్స్‌ను నియమించినట్లు, స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించినట్లు మేడ్చల్ జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరి తెలిపారు. గురువారం జిల్లాలోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌ను ఆకస్మికంగ వైద్య అధికారుల బృందాలు పర్యటించి తనిఖీలు నిర్వహించారు. డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి పర్యవేక్షణలో పలువురు బృందాలు టీమ్స్‌గా వెళ్లి తనిఖీలు చేసినట్లు తెలిపారు. ఆరోగ్య,కుటుంబ సంక్షేమ కమిషనర్, ఎండి ఎన్‌హెచ్ఎం ఆదేశాల మేరకు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్స్ పిసిపిఎన్‌డిటి సదుపాయాలపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్‌ను నిర్వహించినట్లు డిఎంఅంఢ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి పేర్కొన్నారు. ఈ ప్రత్యేక తనిఖీల కోసం కీసర డివిజన్ డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సత్యవతి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి,క్లీనికల్ ఎస్టాబిలిష్‌మెంట్ చట్ట విభాగం డాక్టర్ గీత, జిల్లా ప్రోగ్రామ్ అధికారి,పిసిఎన్‌డిటి డాక్టర్ చంద్రకళ, అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్,క్లినికల్ ఎస్టాబిలిష్‌మెంట్ చట్ట విభాగం డాక్టర్ వినోద్‌లు ప్రత్యేక టీమ్‌లు ఉండి తనిఖీలు నిర్వహించటం జరిగిందన్నారు. తనిఖీలు నిర్వహించబడిన హాస్పిటల్స్ వివరాలను డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి వివరించారు. జెనియా హాస్పిటల్ ఇసిఐఎల్, శ్రీకర హాస్పిటల్స్ ఇసిఐఎల్, నందక ఫెర్టిలిటి,లాప్రోస్కోపిక్ హాస్పిటల్ కొంపల్లి, శ్రీకర హాస్పిటల్ సినీప్లాంట్ కొంపల్లి, మెడ్‌ప్లస్ హెల్త్ సర్వీసెస్ లిమిటెడ్ కొంపల్లి, అంకుర హాస్పిటల్ కూకట్‌పల్లి, టిఎక్స్ హాస్పిటల్ ఉప్పల్ వాటిని అధికారుల బృందాలు వెళ్లి తనిఖీలు నిర్వహించటం జరిగిందన్నారు. తనిఖీల సమయంలో పిసిపిఎన్‌డిటి చట్టానికి అనుగుణంగ సదుపాయాలు నమోదులు, అనుమతులు, పరిశీలించటం, రికార్డుల నిర్వాహణ, ఇందులో ఫామ్ ఎఫ్ ఎంట్రీలు, స్కాన్ నివేధికలు, పేషంట్ అనుమతి పత్రాలు ఉండటం తప్పనిసరి అల్ట్రాసౌండ్ యంత్రాల వినియోగం, అర్హత కల్గిన వైద్యులు మాత్రమే వాటిని ఉపయోగిస్తున్నారా లేదా అనేది తనిఖీ చేయటం, తప్పనిసరి బోర్డులు, నోటీసులు పిసిపిఎన్‌డిటి చట్ట నిబంధనల ప్రదర్శించబడుతున్నాయా లేదా అనేది పరిశీలించి సిబ్బంది శిక్షణ, ఆడిట్లు, ప్రసవశాలలో సిజేరియన్ డెలివరీల సంఖ్య కారణాలను సమీక్షించటం కొనసాగిందన్నారు. ఈ సందర్భంగ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి మాట్లాడుతూ ప్రత్యేక తనిఖీలు జిల్లాలోని అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్‌లో తనిఖీలు నిర్వహించబడుతాయని, పిసిపిఎన్‌డిటి పోర్టల్ ద్వారా జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ లాగిన్ ద్వారా వివరాలను నమోదు చేయాలని అన్నారు. ప్రతి రోజు పోర్టల్‌లో నమోదు అయిన డేటాను రాష్ట్ర స్థాయి మానిటరింగ్, ఇంప్లిమెంటేషన్ కమిటీ సభ్యులకు సమర్పించి ఈ ప్రత్యేక డ్రైవ్‌ను పర్యవేక్షించనున్నట్లు ఆమె తెలిపారు.

## ఘనంగా బొడ్రాయి వేడుకలు

### - హాజరైన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి.

**షాద్‌నగర్ రూరల్, మార్చి 6, (ప్రభాత వార్త)** : రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలంలోని ఎలికట్ట గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన, కోట మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఎమ్మెల్సీని శాలువ, పూలమాల లతోఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బొడ్రాయి ు, గ్రామదేవల ప్రతిష్టాపనలతో గ్రామాలు చల్లంగా ఉంటాయని, గ్రామాల్లోని ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో ఉంటారని అన్నారు. మన తెలంగాణలో ప్రతి పల్లెలో బొడ్రాయి పండగలను ఎంతో వైభవంగా నిర్వహిం చుకుంటామని, విగ్రహాల ప్రతిష్టపన కార్య క్రమాలో భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందని, ఆ అమ్మవార్లఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెంది శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు సాయి ప్రసాద్ యాదవ్, యాదయ్య, శేరి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పరమేశ్వర్ రెడ్డి, రామస్వామి, నరేష్. మాజీ వార్డు సభ్యులు అశోక్, యాదయ్య, యువ నాయకులు దినేష్ సాగర్, శివ చారి, సుధీర్,గుట్ట రాజు ఉన్నారు.

## నెల రోజులుగా తాగునీటి సరఫరాకు బ్రేక్..ప్రైవేటు ట్యాంకర్లే ఆధారం

**బొంరాస్‌పేట్, మార్చి 06, ప్రభాతవార్త:**

ప్రజా సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా వారికీ కనీస సదుపాయాలు కూడు గూడూ నీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు పలు పథకాలు ప్రవేశ పెడుతున్నాయి. కానీ అవి క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలు చేసే సిబ్బంది నిర్లక్ష్యం వల్ల నీరుగారి పోతున్నాయి. అందుకు ప్రత్యక్ష నిదర్శనం మండల కేంద్రము లోని 7వ వార్డు లో వేసవి కి ముందే నెలకొన్న నీటి ఎద్దడి. 7వ వార్డు లో గత నెల రోజులుగా తాగు నీటి సరఫరా లేక నీటి ఎద్దడి నెలకొంది.గొంతెండి పోతుంది. మంచి నీళ్ల మహాప్రభో అంటున్నా అధికారులు కనికరించడం లేదని వార్డు వాసులు తాము ఎదురుకుంటున్న ఇబ్బందిని తెలుపుతున్నారు. ఇదే విషయమై సంభందిత సమన్వయాధికారులకు పలుమార్లు ఫిర్యాధుచేసిన తగు చర్యలు తీసుకోక నిర్లక్ష్యం వహిస్తున్నారనివార్డు వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 7వ వార్డులో దాదాపు 100 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ కుటుంబాలకు మిషన్ భగీరథ మరియూ బోర్ మోటార్ ల ద్వారాతాగు నీటి సరఫరా అందుతుంది. కాగా గత నెలరోజులుగా ఈ ప్రాంతానికి నీటి సరఫరా నిలిచిపోయింది. ఇట్టి విషయాన్నీ వార్డు వాసులు పలు మార్లు పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. కానీ తగు చర్యలు చేపట్టుటలో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వహిస్తున్నారని వార్డు వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఇట్టి విషయమై ఉన్నతాధికారులు స్పందించి నీటి ఎద్దడి నివారణకై సత్వర చర్యలు చేపట్టాలని లేదంటే ఆందోళన చేపడతామని వార్డు వాసులు హెచ్చరించారు.

నెల రోజులుగా వార్డు లో తాగు నీటి సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాముః బుచ్చి బాబు

నెల రోజులుగా తాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సంబంధిత అధికారులు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, వేసవి కాలం కావడంతో నీటి ఎద్దడి సమస్య తీవ్రంగా ఉందని గ్రామానికి చెందిన బుచ్చి బాబు తీవ్ర ఆవేదన వెలి బుచ్చారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పంధించి తగు చర్యలు తీసుకుని నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

**–నెల రోజులుగా రోజూ 25 రూపాయలు వెచ్చించి తాగు నీటి అవసరాలు తీర్చుకుంటున్నముః శశి శేఖర్**

నెట రోజులుగా నీటి ఎద్దడి సమస్య ఉన్న కారణంగా రూ.25 వెచ్చించినీటి ఎద్దడి తీర్చుకుంటున్నామని గ్రామానికి చెందిన శశిశేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు.

## బిజెపి నాయకులు సంబురాలు



**మేడ్చల్, మార్చి6. ప్రభాతవార్త :** తెలంగాణలో రెండు ఎమ్మెల్సీ స్థానాలను గెలుపొందిన సందర్భంగా మేడ్చల్‌లో బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజాహరినాథ్ ఆద్వర్యంలో బీజేపి నాయకులు విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద పటాకులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు.

తెలంగాణలో రెండు ఎమ్మెల్సీలు సాధించడం పార్టీకి గొప్ప విజయమని ఈ సందర్భంగా శైలజా హరినాథ్ అన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ నేతృత్వంలో కొనసాగుతున్న బీజేపీ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఎంతో మందికి లబ్ధి చేకూరిందన్నారు. తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, ప్రజలు బీజేపీని కోరుకుంటున్నారనడానికి ఈ విజయమే నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రేమ్‌దాస్, శ్రీనివాస్ గౌడ్, అర్జున్, వంశీ విజయ్, వెంకటేష్, మహేష్, రాఘవరెడ్డి, పుష్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## లగచర్ల వివాదాస్పదభూమిపై హైకోర్టు స్టే..

**వివాదాస్పదంగా ఉన్న భూమి పై స్టే ఇచ్చిన హైకోర్టు..**
**-.-రోటిబండ, పులిచెర్ల కుంట తండాల్లో సంబరాలు చేసుకుంటున్న గిరిజన రైతులు**

**దుద్యాల్, మార్చి 6, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా దుద్యాల మండల పరిధిలోని లగచర్ల గ్రామంలో జరిగిన ఘటనతో రాష్ట్రం మొత్తం ఉలికి పడింది. లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి, పులిచర్లకుంట తండా, రోటిబండ తండా గ్రామాల భూములలో ప్రభుత్వం ఫార్మాసిటీ ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసి అందుకు సంబంధిత భూములను సర్వే కూడా నిర్వహించింది. కొంతమంది రైతులు ఫార్మా కంపెనీలు వద్దు అంటూ వ్యతిరేక ఉద్యమాలు చేయసాగారు. ధర్నాలు ఆందోళనలు రాస్తారోకోలు నిర్వహించారు. అదే తరుణంలో ఫార్మా కంపెనీలు వద్దు అంటూ లగచర్ల గ్రామంలో గత ఏడాది నవంబర్ 11న అధికారులపై కొంతమంది రైతులు దాడి చేయడంతో అక్కడి సంఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. అందులో భాగంగానే కొంతమంది రైతులు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూముల విలువ ఆధారంగా పరిహారం ఇవ్వాలని మా పట్టా భూములు ఇవ్వమనే వాదనతో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ వేసిన పిటిషన్ లో లగచర్ల రెవె న్యూ గ్రామ పరిధిలోని పులిచెర్లకుంట తండా రోటిబండ తండాలకు చెందిన కొంతమంది రైతులు 4 ఎకరాలు, హకీంపేట్ గ్రామానికి చెందిన కొంత మంది రైతుల 4 ఎకరాలకు సంబంధించి కోర్టుకు వెళ్లినట్లు సమాచారం. కొంత కాలం పరిశీలనలో ఉన్న ఈ రెండు గ్రామాలకు చెందిన 8 ఎకరాల భూమిని వివాదాస్పదంగా పరిగణిస్తూ గురువారం హైకోర్టు స్టే విధించింది. అందుకు సంబంధించిన నోటీసులను రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, తహసిల్దార్, టీఎస్ఐఐసి ఎండి లకు నోటీసులు జారీ చేసింది. ఆ 8 ఎకరాలకు సంబంధించి పూర్తి వివరాలను కోర్టుకు అందించాలని కోర్టు ఆదేశించినట్లు సమాచారం. తదుపరి విచారణ ఈనెల 7కు కోర్టు వాయిదా వేసింది.

**-రోటి బండ తండాలో సంబరాలు..**

ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతుల పక్షాన హైకోర్టు స్టే విధించడంతో రోటిబండ తండా, పులిచర్లకుంట తండా గ్రామాలకు చెందిన గిరిజన రైతులు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అందుకుగాను రోటిబండ తండాలోని ప్రధాన చౌరస్తాలో టపాసులు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు.

ఈ సందర్భంగా గిరిజన రైతులు మాట్లాడుతూ రెండు తండాల నుండి 15 మంది గిరిజన రైతులు కోర్టులో పిటిషన్ వేసామని అన్నారు. ప్రభుత్వం కు వ్యతిరేకంగా రైతుల పక్షాన న్యాయస్థానం నిలబడుతున్న ప్రభుత్వం మాపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని వాపోయారు. సంబరాల్లో తాండాలకు చెందిన యువకులు మహిళలు చిన్నలు పెద్దలు పాల్గొన్నారు .


మాట్లాడుతున్న అత్తు

## బిఆర్ఎస్, బిజెపికి ప్రజలే గుణపాఠం చెబుతారు

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు

**సిద్దిపేట అర్బన్, మార్చి 6,ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం బిఆర్ఎస్ పరోక్షంగా పని చేసిందని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) ఆరోపించారు. సిద్దిపేటలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్, బిజెపి పేరుకు మాత్రమే వేర్వేరని లోలోపల ఒక్కటేనని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పోటీ చేయకుండా పరోక్షంగా మద్దతు ఇచ్చి బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిందన్నారు. బిఆర్ఎస్, బిజెపి నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని మండిపడ్డారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపికి ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు గయాజుద్దీన్, సలీం, రాకేష్, అనిల్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరు అందించాలి

### బిఆర్ఎస్ నాయకులు


మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**కొమురవెల్లి, మార్చి 6, ప్రభాతవార్త :** తపాస్‌పల్లి రిజర్వాయర్ పూర్తిగా నింపి రైతులకు సాగునీరు అందించాలని బిఆర్ఎస్ నాయకులు ముత్యం నర్సింలుగౌడ్, ఎర్పుల మహేష్, గొల్లపల్లి కిష్టయ్య, కొండ శ్రీధర్, స్వాములపల్లి కనకచారి, పోతుగంటి బిక్షపతి, మ్యాకల మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం తపాస్‌పల్లి రిజర్వాయర్‌ను సందర్శించి వారు విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కారు రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదన్నారు. తపాస్‌పల్లి రిజర్వాయర్‌లో నీటిమట్టం తగ్గిపోయి భూగర్భ జలాలు తగ్గిపోవడంతో చెరువులు, కుంటలు ఎండిపోతున్నాయన్నారు. చెరువులు, కుంటలు ఎండిపోవడంతో పంటలు సైతం ఎండిపోతున్నాయనితెలిపారు. ప్రభుత్వం జనగామ నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించకుండా అలేరు నియోజకవర్గ రైతులకు నీరు విడుదల చేయడం విడ్డూరంగా ఉందన్నారు.జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇరిగేషన్ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. ఈ ప్రాంత రైతులకు అన్యాయం చేస్తే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం


సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, మార్చి 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రసులాబాద్ గ్రామంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సహకారంతో రూ.6 లక్షల నిధులు మంజూరు చేయగా గురువారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణానికి అలాగే స్కూల్ భవనానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎండి.అబ్దుల్లా, రాములు, మల్లేశం, శ్రీను,వెంకటేశం, శ్రీనివాస్, ఐలేని ఎల్లయ్య, మల్లయ్య, కనకయ్య, అశోక్, శివ, సంతోష్, నాగరాజ్, సుదర్శన్, బాలనర్సయ్య, మల్లయ్య, భాను, చింటూ భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి

### యూత్ కాంగ్రెస్ నేత గోపికృష్ణ


విద్యుత్ అధికారులకు విన్నవిస్తున్న గోపికృష్ణ

**సిద్దిపేట రూరల్, మార్చి 6, ప్రభాతవార్త :** సిద్దిపేట నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు పూజల గోపికృష్ణ విద్యుత్ అధికారులకు విన్నవించారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో ఎస్ఈ చంద్రమోహన్, డిఈటి శ్రీనాథ్, డిఈఎన్ఆర్‌టి లక్ష్మీనారాయణలను కలిసి నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలని విన్నవించి మాట్లాడారు. విద్యార్థుల పరీక్షల సమయంతో పాటు రంజాన్, ఉగాది పండుగలు ఉన్నందున్న విద్యుత్ సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని కోరారు. ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని కోరినట్లు గోపికృష్ణ తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు జనార్ధన్‌రెడ్డి, సాయిప్రతాప్, బబ్బు, నవీన్, రాకేష్, శ్రీనివాస్, ప్రవీణ్, పవన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపు పట్ల నాయకుల హర్షం

**హుస్నాబాద్‌రూరల్/అక్కన్నపేట,మార్చి6,ప్రభాతవార్త :** ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్,నిజామాబాద్,మెదక్ జిల్లాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి నాయకుల గెలుపు పట్ల హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలోఅక్కన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ మండల అధ్యక్షులు మహేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు బాణసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ పై ఆదరణతోనే పట్టభద్రులు,ఉపాధ్యాయులు తమ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టారన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి హుస్నాబాద్,అక్కన్నపేట మండలాల నాయకులు పాల్గొన్నారు.


సంబరాలు జరుపుకుంటున్న బిజెపి నేతలు

# సిద్దిపేట మున్సిపల్ గడ్డపై కాషాయ జెండా ఎగరవేస్తాం

### బిజెపి జిల్లా అధ్యక్షుడు శంకర్‌ముదిరాజ్


సిద్దిపేటలో సంబరాలు జరుపుకుంటున్న బిజెపి శ్రేణులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
తర్వలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు వచ్చే ఏడాది సిద్దిపేట మున్సిపల్ గడ్డపై జరిగే ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్‌ముదిరాజ్ అన్నారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు మల్కా కొమురయ్య, అంజిరెడ్డి విజయం సాధించడంతో గురువారం సిద్దిపేట పట్టణంలోని పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వద్ద టపాసులు పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు చూస్తుంటే రాబోయేరోజుల్లో భవిష్యత్ బిజెపిదేనని తెలిపారు. జిల్లాలలో బిజెపిని మరింత పటిష్టం చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామన్నారు. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో బిజెపి అభ్యర్థులను గెలిపించిన పట్టభద్రులకు, టీచర్స్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దూది శ్రీకాంత్‌రెడ్డి, గుండ్ల జనార్ధన్, ఉమారెడ్డి, వినోద, రాధ, వేణు, పత్తిరి శ్రీనివాస్‌యాదవ్, కోడూరి నరేష్, తొడుపునూరి వెంకటేశం, బాసంగారి వెంకట్, కెమ్మసారం సంతోష్, తాటికొండ శ్రీనివాస్, కృష్ణ, యాదవ్‌రావు, మహేందర్, వెంకట్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ రెండవ సంవత్సర పరీక్షలు ప్రారంభం

**హుస్నాబాద్ టౌన్, మార్చి 6,ప్రభాతవార్త :** ఇంటర్ మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్ష మొదటి రోజు కావడంతో విద్యార్థులు సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులను అధికారులు తనిఖీలు నిర్వహించిన లోపలికి అనుమతించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని రకాల చర్యలుచేపట్టారు. హుస్నాబాద్‌లో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా 602మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 587 మంది పరీక్షలకు హాజరుకాగా 34 మంది గైర్హాజరయ్యారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళాశాలలో 189 మంది విద్యార్థులకు 187 హాజరైనట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సదాశివ, బాలికల కళాశాలలో 248కి 238 మంది హాజరైనట్లు ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ రవీందర్, ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూల్)లో 189కి 187 మంది విద్యార్థులు హాజరయ్యారని ప్రిన్సిపాల్ విశ్వనాథ్ తెలిపారు.

**పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఎస్ఐ...**

హుస్నాబాద్‌లో జరుగుతున్న ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాలను ఎస్ఐ తోట మహేష్ సందర్శించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు తీరును పరిశీలించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ


స్వయంపాలన దినోత్సవాన్ని జరుపుకున్న విద్యార్థులు

**వర్గల్, మార్చి 6 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నెంటూర్ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డీఈఓగా చంద్రారెడ్డి, ఎంఈఓగా లాస్య, ప్రధానోపాధ్యాయునిగా ఎల్లేష్, ఉపాధ్యాయులుగా అక్షిత, రేవతి, వైష్ణవి, శ్రేయ, అక్షర, రేవంత్, విష్ణువర్ధన్, బిజేందర్, అఖిల్‌లు వ్యవహరించారు. స్వయంపాలనలో మంచి ప్రతిభను కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ధర్మోజి రమ్య, ప్రధానోపాధ్యాయుడు కిష్టయ్య, ఉపాధ్యాయులు రాజేశ్వరి, సుజాత, రజిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ సతీష్


సతీష్‌ను పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న కొమ్మూరి

**చేర్యాల, మార్చి 6, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీకి చెందిన చేర్యాల మున్సిపల్ తాజా మాజీ 12వార్డు కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం చేర్యాల పట్టణంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఏర్పాటు చేసుకున్న సమావేశంలో సతీష్‌తో పాటు మాజీ వార్డు మెంబర్ సుద్దాల లక్ష్మణ్,బుట్టి బాగయ్యలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కొమ్మూరి పార్టీ కండువాకప్పి వారిని ఆహ్వానించారు. కార్యక్రమంలో పూర్మ ఆగంరెడ్డి, దాసరి శ్రీకాంత్, కొమ్మురవి, మేర్గు కృష్ణ, ముస్త్యాల యాదగిరి, బందిగ రాకేష్ కృష్ణ, అందె నాని, కర్క సంతోష్, భూమని బాలరాజు, ఖాతా శ్రీను,బండి శ్రీనివాస్, మేడిచెలిమి రాకేష్, బండారు కనకయ్య, బైరగోని భాను, చీపురి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన విజయలక్ష్మి

**నర్సాపూర్, మార్చి 6, ప్రభాతవార్త :**
నర్సాపూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా ఆర్. విజయలక్ష్మి విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మండల తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఆర్. విజయలక్ష్మి పదోన్నతిలో భాగంగా సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు. ఈ మేరకు ఆర్.విజయలక్ష్మి సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది మరల నర్సాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయానికి రావడం విశేషం. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ శ్రీనివాస్ సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది ఇదే ఆఫీస్ కు రావడం శుభ పరిణామం అంటూ పదోన్నతి పత్రాన్ని అందించి ఆర్.విజయలక్ష్మి అభినందించారు.


వర్గల్‌లో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకుంటున్న బిజెపి నాయకులు

## వర్గల్‌లో బిజెపి నేతల సంబరాలు

**వర్గల్, మార్చి 6 (ప్రభాతవార్త):** ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థి డాక్టర్ అంజిరెడ్డి విజయం సాధించిన సందర్భంగా వర్గల్ మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు టేకులపల్లి బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ రాబోయే రోజుల్లో తెలంగాణ గడ్డపై జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఉపయోగపడేలా ఉండగా, చదువుకున్న ప్రతి ఒక్కరు బిజెపి వైపే ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు శ్రీరాం శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి పంపరి రమేష్, మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు రంగ జయమ్మ, మండల టీచర్స్ కన్వీనర్ తిరుపతిరెడ్డి, బూత్ అధ్యక్షుడు బద్రినాథ్, శ్రీపతి, శ్రీనివాస్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, నాయకులు సాయియాదవ్, నవీన్, అంజిరెడ్డి, శ్రీనివాస్, మల్లేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

**జగదేవ్‌పూర్‌లో...**


సంబరాలు చేసుకుంటున్న బిజెపి నాయకులు

**జగదేవ్‌పూర్, మార్చి 6 (ప్రభాతవార్త):** ఉమ్మడి మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి గెలుపొందడంతో గురువారం జగదేవ్‌పూర్‌లో బిజెపి మండల అధ్యక్షుడు దాసరి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు టపాకాయలు కాల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై నిరుద్యోగుల వ్యతిరేకతకు నిదర్శనమే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థుల విజయం అన్నారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల్లో గ్రామ గ్రామాన పార్టీ బలోపేతం చేసి బిజెపి పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకుంటామని, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ జెండా ఎగురవేస్తుందని, ప్రజలు బిజెపికి అనుకూలంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు కందుల బాలరాజు, బిజెవైఎం మండల అధ్యక్షుడు గుర్రం శ్రీధర్, సీనియర్ నాయకులు అజిత్‌రెడ్డి, బీమరి గణేష్, చంద స్వామి, మహిళా మోర్చ అధ్యక్షురాలు నర్సమ్మ ముదిరాజ్, నాయకులు దేశాయిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, బండారు మల్లేశం, బాల్‌రాజు, కరుణాకర్, నర్ర నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

**కుకునూరుపల్లి, కొండపాకలలో...**

**కొండపాక, మార్చి 6, ప్రభాతవార్త :** కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల,టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపి అభ్యర్థులు గెలుపొందడంతో బీజేపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. గురువారం కుకునూరుపల్లి, కొండపాక మండలాధ్యక్షులు అనుముల సంపత్‌రెడ్డి,నీల సత్యం ఆధ్వర్యంలో బాన సంచాలు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు.కార్యక్రమంలో గౌరారం క్రిష్ణ, దాసరి స్వామి, నాగరాజు, బోనాల రాజు,ఏలేశ్వరం నాగరాజు, డాకూరి కుమారస్వామి,ఈసాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**చేర్యాలలో...**

కరీంనగర్,మెదక్,ఆదిలాబాద్,నిజామాబాద్ పట్టభద్రుల,టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపి అభ్యర్థులు గెలుపొందడంతో చేర్యాల పట్టణంలో బీజేపి శ్రేణులు బాణసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు, పట్టణాధ్యక్షులు మన్నె సత్యవర్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు బూర్గు సురేష్‌గౌడ్, నాయకులు పోతుగంటి రామదాసు, నర్ర మహేందర్‌రెడ్డి, తౌట బాలరాజు, షాదుల్లా, గోపాల్‌రెడ్డి, కొట్టె చంద్రమౌళి, కుర్రారం బాల్ నర్సయ్య, యాదగిరి, పోలోజు రవి, లక్ష్మిపతి, వినయ్, ఆకుల దినేష్,రాములు తదితరులు ఉన్నారు.

## 'ఉత్తమ మహిళా పురస్కారాల'ను విజయవంతం చేయాలి

**గజ్వేల్ టౌన్, మార్చి 6 (ప్రభాతవార్త):**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమ మహిళా పురస్కారాలు-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రచయిత, గాయకుడు విశ్వేశ్వరరావు అన్నారు. గురువారం మాట్లాడుతూ మా మాతృమూర్తి స్వర్గీయ రాయరావు విజయలక్ష్మి పేరుమీద ఉత్తమ మహిళా పురస్కారాలు-2025 కార్యక్రమాన్ని ఈనెల 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున టిపిటిఎఫ్ భవనంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిభ కనబర్చిన పలువురు మహిళామణులకు పురస్కారం అందజేస్తామని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సాగునీరు అందిస్తున్నామని గొప్పలు చెప్పడం సిగ్గుచేటు

**నంగునూర్, మార్చి 6, ప్రభాతవార్త :**
కాళేశ్వరం కుంగిపోయింది.. కూలిపోయింది.. ప్రజాధనం దుర్వినియోగం చేశారని.. కాళేశ్వరం ప్రాజెక్టు దండుగ అని తప్పుడు ప్రచారాలు చేసిన నాయకులు నేడు కాళేశ్వరం నీళ్లు రంగనాయకసాగర్‌లోకి మేమే తెచ్చామని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సాగునీరు అందిస్తుందని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్ కోల రమేష్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనగోని లింగంగౌడ్ అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. తపస్‌పల్లి రిజర్వాయర్ ద్వారా కమలాయపల్లి, అర్జున్‌పట్ల, అకునూరు, జాలపల్లి గ్రామాలకు డి3 కాలువ ద్వారా సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలి కానీ నంగునూర్ మండల రైతుల నోట్లో మట్టికొట్టి రంగనాయకసాగర్ నీటిని మద్దూరు మండలంలోని గ్రామాలకు మళ్లించే ప్రయత్నాలు కాంగ్రెస్ నాయకులు విరమించుకోవాలన్నారు. భువనగిరి ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి కమలాయిపల్లి గ్రామ శివారులో నుంచి కాల్వ పోతుందని ఆ ప్రాంతంలో ఒటిని నిర్మించి మద్దూరు మండలంలోని 5 గ్రామాలకు సాగునీరు ఇవ్వాలని అధికారులను ఆదేశించడం సరికాదన్నారు. మండలంలో ఎల్‌డి-10 కెనాల్ నిర్మించి సాగునీరు అందించేందుకు 10 గ్రామాలను పొందుపర్చడం జరిగిందన్నారు. 10 గ్రామాలకు సాగునీరు సరిగా అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. అవసరం అయితే తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి మద్దూరు మండలంలో సాగునీరు అందించాలన్నారు. సమా వేశంలో నాయకులు రాగుల సారయ్య, మల్లయ్య, కిష్టారెడ్డి, రాజిరెడ్డి, పురేందర్, మహేందర్‌గౌడ్, నాగేందర్, మల్లయ్య, అజీద్, సతీష్‌గౌడ్, రాము పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు


సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న హరికృష్ణ

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృతనిశ్చయం

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ

**నంగునూర్, మార్చి 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దవాగు అవతలి గ్రామాలు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి నోచుకోలేదని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో గురువారం సీసీ రోడ్ల నిర్మాణా పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పించడానికి సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు కృతనిశ్చయంతో పనిచేస్తుందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘనపూర్ అభివృద్ధికి రూ.20 లక్షల నిధులు మంజూరు వచ్చాయన్నారు. గ్రామంలో పలు సమస్యలను తన దృష్టికి తీసుకవచ్చారని పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దేవులపల్లి యాదగిరి, తప్పట శంకర్, బొమ్మల యాదగిరి,ఎల్లం యాదవ్, భాస్కర్, వెంకట్‌రెడ్డి, బాగు శ్రీకాంత్ యాదవ్, ముస్త్యాల యాదగిరి, గాండ్ల రమేష్, రాగుల కృష్ణ, తిరుపతి, బొల్లం సంజీవ్, బొజ్జ శేఖర్,పంగ రాజశేఖర్‌రెడ్డి, రాజేష్, బంగారు నర్సింలు, రాజేశం, బాలయ్య, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని బద్దిపడగ గ్రామంలోని శివాయంలో హరికృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పేదలకు సేవ చేయడంలోనే జీవితంలో తృప్తి : కౌన్సిలర్

**సిద్దిపేట అర్బన్, మార్చి 6, ప్రభాతవార్త :** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల గ్రామానికి చెందిన నిరుపేద వధువు వివాహనిమిత్తం గురువారం 38వ వార్డుకు చెందిన కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం స్వప్నలు పుస్తెనమట్టెలు అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం మాట్లాడుతూ పేదలకు సేవ చేయడంలోనే నిజమైనా తృప్తి లభిస్తుందన్నారు. పేదలను ఆదుకోవడానికి భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో కాముని ప్రభాకర్, మాజీ సర్పంచ్ నల్లముత్తి దుర్గయ్య, వాటు రామచంద్రం, నక్క యాదగిరి పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, మార్చి 6 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన నాళపల్లి పెంటయ్య అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేకల కనకయ్య గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతో పాటు స్థానిక మాజీ సర్పంచ్ భాస్కర్, గాయత్రి బాల్‌నర్సయ్య, నాయకులు రాజు, లింగ యాదయ్య తదితరులు ఉన్నారు.

## త్రిశక్తి ఆలయానికి విరాళం అందజేసిన కనకయ్య

**మర్కుక్, మార్చి 6 (ప్రభాతవార్త):** ప్రజ్ఞాపూర్‌లో నూతనంగా నిర్మించిన త్రిశక్తి ఆలయంలో జరుగుతున్న విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో మర్కుక్ మండల బిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షుడు, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని తనవంతుగా ఆలయ అభివృద్ధి కోసం రూ.10,116 రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మాజీ సర్పంచ్ భాస్కర్, నాయకులు రామరాజు, ముదిరాజ్ సంఘం నేతలు పాల్గొన్నారు.

## నాలుగు గ్రామాలను హుస్నాబాద్‌లో కలపండి

**హుస్నాబాద్ రూరల్, మార్చి 6, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలంలోని రేగొండ, గోవర్ధనగిరి, బొడిగెపల్లి, మల్చెరువుతండాలను 2024వ సంవత్సరం చివరలో హుస్నాబాద్‌లో విలీనం చేస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వ్యూలు జారీ చేయగా ప్రస్తుత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న ఆ ఫైల్‌ను ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైనల్ నోటిఫికేన్ ఇచ్చేందుకు కృషి చేసిన విషయంలో గోవర్ధనగిరి గ్రామ మాజీ ఎంపిటిసి,ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు పెండల ఐలయ్య ఆ గ్రామాల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్‌కు లేఖ రాసారు.ఈ లేఖలో రాష్ట్రంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల లోగా గ్రామాలను మండలంలో విలీనం చేస్తూ ఫైనల్ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం ద్వార విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వ్యవసాయ పాలకవర్గం రాజీనామా చేయాలి

### బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లిఖార్జునరెడ్డి

**హుస్నాబాద్ రూరల్, మార్చి 6,ప్రభాతవార్త :** హుస్నాబాద్ మార్కెట్ కమిటీలో ఎఫ్‌సిఐ ద్వార జరుగుతున్న పత్తి కొనుగోళ్లలో జరిగిన అవినీతిలో మార్కెట్ కమిటీ పాలకవర్గ హస్తం ఉందని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లిఖార్జునరెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పత్తి పంటను ప్రభుత్వం రైతుల వద్ద నుండి నేరుగా కొనుగోలు చేసి మద్దతు ధర అందించాలని కొనుగోళ్లు ప్రారంభిస్తే ఇందులో అధికారులు,పాలకవర్గ కుమ్మక్కై 18టోకెన్లు ఏఈవోల సంతకాలను ఫోర్జరీ చేసి దాదాపు 1000కిలోల పత్తి అక్రమంగా అమ్మి కోటి రూపాయల అవినీతి పాల్పడ్డారని అందులో ఒక్క వ్యవసాయ శాఖ మండల అధికారిని మాత్రమే సస్పెండ్ చేశారన్నారు.ఈ వ్యవహారంలో భాగస్వాములైన పాలకవర్గం వెంటనే రాజీనామా చేయాలని ఈ అవినీతి భాగోతంపై అధికారులు సమగ్ర విచారణ చేసి పక్కదారి పట్టిన ప్రజాధనాన్ని దళారులు అధికారుల నుండి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

## ఎంసిహెచ్ ఓల్డేజ్ హోంలో బియ్యం అందజేత

**సిద్దిపేట అర్బన్, మార్చి 6, ప్రభాతవార్త :** సిద్దిపేట అలయన్స్ స్ఫూర్తి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నల్ల బాలరాజు మణెమ్మల ఆర్థిక సహాయంతో ఎంసిహెచ్ ఓల్డేజి హోంలో గురువారం క్వింటాల్ బియ్యంతో పాటు బ్రెడ్లు, బిస్కిట్లు పంపిణీ చేశారు. అలాగే రూ.10 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో అలయన్స్ స్ఫూర్తి క్లబ్ ప్రతినిధులు బాలచంద్రం, కొండూరి వెంకటేశం, ఆత్మరాములు తదితరులు పాల్గొన్నారు.

### చాకలి ఐలమ్మ యూనివర్శిటీ పేరులో

## చాకలి అనే పదాన్ని తొలగించాలి

**సిద్దిపేట అర్బన్, మార్చి 6, ప్రభాతవార్త :** చాకలి ఐలమ్మ యూనివర్శిటీ పేరులో చాకలి అనే పదాన్ని తొలగించాలని జిల్లా రజక సంఘం అధ్యక్షులు రామరాజు కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఐలమ్మ పేరుతో యూనివర్శిటీకి నామకరణం చేసినందుకు రాష్ట్ర సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. చాకలీ అనే పదం అభ్యంతరకరంగా ఉందని తక్షణమే తొలగించి వీరనారి ఐలమ్మ అని లేదా చిట్యాల ఐలమ్మ అనే పేరుతో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో దేశంలో అనేక సంస్థలకు, యూనివర్శిటీలకు రాష్ట్రానికి, దేశానికి చెందిన ప్రముఖుల పేర్లతో జాతీయ, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పేర్లు పెట్టాయి అందులో ఎక్కడ కూడా కులం మతంపేరుతో నామకరణం చేయలేదన్నారు. చాకలి ఐలమ్మ ఉమెన్స్ యూనివర్శిటిలో చాకలి పదం తొలగించి కేవలం వీరనారి ఐలమ్మ ఉమెన్స్ యూనివర్శిటీ లేదా వీరనారి చిట్యాల ఐలమ్మ ఉమెన్స్ యూనివర్శిటీగా నామకరణం చేయాలన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ అందజేత

**చేర్యాల, మార్చి 6, ప్రభాతవార్త :**
చేర్యాల పట్టణానికి చెందిన మల్లిగారి సుధాకర్‌కు సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కును బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం అందించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణాధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వర్‌రావు,రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తాజా మాజీ కౌన్సిలర్ చంటి పాల్గొని మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బందులతో బాధ పడుతున్న వారికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని తెలిపారు. అలాగే తన స్వంత ఆసుపత్రిలో ఉచితంగా వైద్య సేవలందిస్తున్నారని తెలిపారు.పట్టణ కార్యదర్శి భూరగోని తిరుపతిగౌడ్, ఇన్నారెడ్డి, ముస్త్యాల గణేష్ తదితరులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారాలకు హ్యాకథాన్ గొప్పవేదిక



హ్యాకథాన్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో పాటు అధ్యాపకులు

**ఘట్‌కేసర్‌రూరల్, మార్చి6, ప్రభాతవార్త:** హ్యాకథాన్ అనేది సృజనాత్మకత, సమస్య పరిష్కర సామర్థ్యాన్ని పెంపొందించే గొప్ప వేదికయని ఐటీ విభాగాధిపతి సుధీర్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంటు ఆధ్వర్యంలో బిఐ బాటిల్ పేరుతో 48 గంటల హ్యాకథాన్ నిర్వహించినట్లు తెలిపారు. ఎంబీఏ బిజినెస్ అనాలిటిక్స్ విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో విద్యార్థుల అనాలిటీకల్ థింకింగ్, డేటా మోడలింగ్, డొమైన్ నాలెడ్జ్ వంటి అంశాలపై అన్వేషించే అవకాశాన్ని పొందినట్లు తెలిపారు. మొత్తం 17 జట్లు ఈ పోటీల్లోపాల్గొనగాఫైనాన్స్, బ్యాంకింగ్, రిటైల్, హెల్త్‌కేర్, స్పోర్ట్స్ ఎంటర్‌టైన్‌మెంటు వంటి విభిన్న డొమైన్‌ల నుండి సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు మల్లిఖార్జున్ రెడ్డి, బాలాజీ, విష్ణువందన, వేణుగోపాల్, శాస్త్రి, ఎ.ఎం. రావు, మూర్తి, ప్రొగ్రామ్ డైరక్టర్ లక్ష్మి, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి టిఆర్ఎస్ పరామర్శ

**ఆమగనల్లు, మార్చి6, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ మరణించిన బీఆర్ఎస్ పార్టీ క్రియాశీలకకార్యకర్త గుమ్మకొండ సాయికిరణ్‌రెడ్డి మరణానికి ఆమనగల్లు బీఆర్ఎస్‌పార్టీ సంతాపం వ్యక్తం చేసింది. గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. సాయికిరణ్‌రెడ్డి అకాల మరణం పట్ల చింతిస్తూ తమ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆమనగల్లుపట్టణ అధ్యక్షులు పత్యనాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్‌గౌడ్‌ల నేతృత్వంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు మృతుని స్వస్థలం తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామం వెళ్లి అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సంధర్భంగా సమకూర్చుకున్న 6వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మృతుడు సాయికిరణ్ రెడ్డి తల్లికి అందజేశారు. బీఆర్ఎస్‌పార్టీకిసాయికిరణ్‌రెడ్డి చేసిన సేవలను కొనియాడుతూ ఆయన మరణం తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల రాములు, పూసల భాస్కర్, వడ్డెమోని శివకుమార్, మాజీ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్, వరికుప్పల గణేష్, నాగిళ్ళ జగన్, వడ్డే వెంకటేష్, లందంయాదయ్య, గణేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

## బండి సంజయ్‌కి ఆచారి అభినందనలు



కేంద్రమంత్రి బండిసంజయ్‌ను కలుసుకున్న బీజేపీ నేత టి. ఆచారి

**ఆమనగల్లు, మార్చి6, ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను గురువారం బిజెపి రాష్ట్ర నేత, జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజుఆచారిమర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శాసనమండలి ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల ఆచారి హర్షం వ్యక్తం చేస్తూ బండి సంజయ్ సేవలను కొనియాడారు. కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ సి అంజిరెడ్డి గెలుపు తోపాటు కరీంనగర్ నిజామాబాద్ మెదక్ అదిలాబాద్ శాసన మండలి ఎన్నికల్లో మాల్క కొమరయ్య గెలుపులో కేంద్రమంత్రి బండి సంజయ్ పోషించిన పాత్రను అభినందిస్తూ ఆచారి కేంద్రమంత్రి బండి సంజయ్‌ను ప్రత్యేకంగా కలుసుకొని సన్మానించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ప్రాంత అభివృద్ధి, ప్రస్తుత రాజకీయాల తోపాటు పలు అంశాలపై చర్చించుకున్నట్లు ఆచారి తెలిపారు.

## మంచి పని జీవితాంతం గుర్తుండిపోతుంది

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి6 :** చేసిన పుణ్యం, మంచి పని జీవితాంతం గుర్తుండిపోతుందని, మంచి కార్యక్రమంలో భాగస్వాములై భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయంగా నిలవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఈశ్వర్ కాలనీకి చెందిన మంచిరేవుల అశోక్ తన జన్మదినం సందర్భంగా ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణానికి రూ.50 వేలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. పేద విద్యార్థుల కోసం అత్యాధునిక భవనాన్ని నిర్మించి ఇస్తున్నందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ఎల్లవేళలా కార్యకర్తలు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, షాద్‌నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు పీర్లగూడెం రాజు గౌడ్, డాక్టర్ నెహ్రూ నాయక్, మధురాపూర్ మాజీ వార్డు సభ్యుడు తుప్పరి గణేష్, డైరెక్టర్ కరుణాకర్, జాకారం శేఖర్, సురేష్, పాల్గొన్నారు.

## నూతన ఎమ్మెల్సీలకు నేతల అభినందనలు



ఎమ్మెల్సీలకు అభివాదం తెలుపుతున్న బీజేపీ నాయకుల

**కొత్తూర్, మార్చి 6, ప్రభాతవార్త :** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కాలం చెల్లిందని కొత్తూర్ మండల బీజేపీ అధ్యక్షులు అత్తాపురం మహేందర్‌రెడ్డి అన్నారు. సమాజంలో కీలకపాత్ర పోషించే గురువులు, పట్టభద్రులు బీజేపీకి అఖండ విజయాన్ని అందించారని వారందరికి ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే భవిష్యత్తు బీజేపీదేనని, పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే ఎన్నికలు ఎప్పుడు వచ్చిన విజయం తథ్యమన్నారు. ఎమ్మెల్సీల గెలుపును స్ఫూర్తిగా తీసుకుని గ్రామాల్లో ముందుకు సాగాలన్నారు. ఎప్పటికప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు తెలంగాణ ప్రజలకు చేసిన మోసాలను ఎండగట్టాలని, ప్రజలకు అందుబాటులో ఉండి కేంద్ర ప్రభుత్వ పథకాలను విరివిగా ప్రచారం చేయాలన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారానే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘుపతిరెడ్డి, వనం శ్రీనివాస్, శ్రీధర్‌చారి, శ్రీకాంత్‌నాయక్, హన్మంత్‌నాయక్, నవీన్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## రజక సంఘ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారిని కోరిన ఎమ్మెల్యే శంకర్**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి6 :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంత కుమారిని కలిసి గతంలో హైదరాబాద్‌లో రజక సంఘం భవన నిర్మాణానికి మేడిపల్లి గ్రామంలో భూమి కేటాయించారని, కానీ ఆ స్థలం భవన నిర్మాణానికి అనుకూలంగా లేదని అన్నారు. కావున ఉప్పల్ బాగాయత్‌లో స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వట్టికోటి శేఖర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటానమస్ పేరుతో ఇంజనీరింగ్ కళాశాలల ఫీజుల దోపిడి

### ఫీజులు ఖరారు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

**ఇబ్రహీంపట్నం, మార్చి6, ప్రభాతవార్త:** ఇంజనీరింగ్ కళాశాలలు అటనామస్ పేరుతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించకుండ వివిధ రకాల ఫిజులపేరుతో నిలువు దోపిడి చేసున్నాయని.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఇంనిరింగ్ కళాశాలల దోపిడిని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లాకార్యదర్శి బాయికాడి శంకర్ డిమాండ్ చేశారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని పాషనరహరి స్మారక కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బాయికాడి శంకర్ మాట్లాడుతూ.. ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాలు ఇప్పటికే డోనేషన్లు, వివిద రకాల ఫీజుల పేరుతో విద్యార్థుల ముక్కుపిండి లక్షల రూపాయలు ఫిజులను వసులు చేస్తున్నాయి. లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నప్పటికి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించకుండా వారికి సరైన ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా తమకుమళ్ళీఫీజులుపెంచమని కోరడం సరైంది కాదన్నారు. ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటూ బి కేటగిరి సీట్లను డోనేషన్ల పేరుతో కోట్లాది ఫీజులుదోపిడీచేస్తూఇంజనీరింగ్ విద్యను వ్యాపార కేంద్రాలుగా మలుచుకుంటున్న ఇంజినీరింగ్ విద్యా సంస్థలు యాజమాన్యాలు ఏఐసిటిఈ, జెఎన్టియునిబంధనలు పాటించకుండా తమ ఇష్టానసారంగా నడుపుకుంటున్న ఇంజనీరింగ్ కళాశాలలపై ప్రభుత్వం పర్యవేక్షణ చేయకుండా ఏలాంటి చర్యలు తీసుకోకపవటం ద్వారానే యాజమాన్యాలు తమకు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. అటానమస్ పేరుతో నాణ్యమైన విద్యను అందించకుండా నామమాత్రపు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నటువంటి అటానమస్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వఇంజినీరింగ్‌కళాశాలలలోసీట్లుపెంచుకోవడానికి అవకాశం లేనప్పుడు... ప్రైవేట్ ఇంజనీరింగ్, అటానమస్ కలశాలలో వందలాది సీట్లుపెంచుకోవటానికి అవకాశం ఏ విధంగా కల్పిస్తున్నారు అని ప్రశ్నించారు. ప్రభుత్వంఆడిట్‌రిపోర్టుక్షుణ్ణంగా పరిశీలించాకే ఫీజులు నిర్ణయించాలని.. తప్పుడు రిపోర్టు చేసే కళాశాల గుర్తింపు రద్దు చేయాలని ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు వంశీ, వేణు, నాయకులు అజయ్, తదితరులున్నారు.



మట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బాయికాడి శంకర్,

## బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యే లకు కు వినతి

**తలకొండపల్లి మార్చ్ 6 ప్రభాతవార్త:**
తలకొండపల్లిమండలంలోనిదేవుని పుడకల్ గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ గురువారం నాడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణకు గ్రామస్తులు ఆహ్వానం అందజేశారు. ఈనెల 13 నుంచి 20 వరకు దేవుని పడకలు గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలునిర్వహిస్తున్నామని, నెల17న తిరుకల్యాణోత్సవం నిర్వహిస్తున్నందున హాజరుకావాలని మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు టి ఆచారి శతాబ్ది టౌన్షిప్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి తోపాటు, పలువురికి ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, శ్రీశైలం శంకర్, బిక్షపతి రాజు మల్లేష్ కుమార్ తదితరులున్నారు



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నాయకులు

# రైతు చైతన్యంతోనే మన దేశాభివృద్ధి

**రైతు రాజుగాఉండేలా ప్రభుత్వాలు సహకరించాలి**
**అఖిల భారతీయ కిసాన్ సంఘ్ (బికెఎస్)**
**జాతీయ అధ్యక్షులు కొండెల సాయిరెడ్డి**
**అన్ని పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలి**

**శామీర్‌పేట, మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 6, ప్రభాతవార్త:**
రైతు చైతన్యంతోనే దేశాభివృద్ధి జరుగుతుందని, రైతు రాజుగా ఉండేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని, రైతు పండించిన అన్ని పంటలకు కనీస మద్దతు ధర అందించాల్సిన అవసరం ఉందని అఖిల భారతీయ కిసాన్ సంఘ్ (బికెఎస్) జాతీయ అధ్యక్షులు కొండెల సాయిరెడ్డి స్పష్టం చేశారు. గురువారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద గల రైతు వేధికలో బికెఎస్ రైతుల సమావేశం జిల్లా బికెఎస్ అధ్యక్షులుకె. రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. అయితే ఇటీవలనే బికెఎస్ జాతీయ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కొండెల సాయిరెడ్డి (తెలంగాణకు చెందిన) తొలిసారి మేడ్చల్ జిల్లా పర్యటనక విచ్చేసిన సందర్భంగ రాష్ట్ర, మేడ్చల్ జిల్లా, మండలాల బికెఎస్ నాయకులు కొండెల సాయిరెడ్డిని మర్యాదపూర్వకంగ ఘనంగా సన్మానించారు.

ఈ సందర్బంగ జరిగిన బికెఎస్ రైతుల సమావేశంలో జాతీయ అధ్యక్షులు కొండెల సాయిరెడ్డి మాట్లాడుతూ రైతాంగానికి అన్ని విధాలుగ ప్రభుత్వాలు సహకరించాలని, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, ఆహారాన్ని అందించ గలుగు తార న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగ సహకరించాలని ఆయన కోరారు. దేశ వ్యాప్తంగ అన్ని రాష్ట్రాలలో బికెఎస్ భారతీయ కిసాన్ సంఘ్ పనిచేస్తుందని, రైతుల సమస్యలు పరిష్కరించ టానికి అండగ ఉంటుంద న్నారు. ప్రపంచంలోనే ఎక్కువ సభ్యత్వం కల్గిన రైతు సంఘం భారతీయ కిసాన్ సంఘ్ అని ఆయన అన్నారు. దేశంలో దేశభక్తి కలిగిన డినోటి కార్యకర్తలకు రాష్ట్ర, జిల్లా, గ్రామ స్థాయిలో శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకుని ప్రణాళికలు సిద్దం చేసుకుని పనిచేస్తామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మేడ్చల్ జిల్లాను ఒక శిక్షణా కేంద్రంగ ఏర్పాటు చేసుకుని ఇక్కడ నైపుణ్యం కల్గిన కార్యకర్తల చేత శిక్షణ ఇప్పిస్తూ రాష్ట్ర వ్యాప్తంగ రైతులకు స్వాలంభన కల్పించేవిధంగాకార్యక్రమాలను నిర్వహించాలనికొండె సాయిరెడ్డి సూచించారు.

ఈసమావేశంలోశామీర్‌పేట వ్యవసాయదారులు సేవా సహకారసంఘం చైర్మన్‌ఆర్. మధుకర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎం. ఐలయ్య యాదవ్, జిల్లాఆర్టీఎ కమిటీ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, బికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు జోగినపల్లి రంగారావు, ఉపాధ్యక్షులు పన్యాల వెంకట రెడ్డి, కార్యదర్శి భౌరంపేట్ మల్లారెడ్డి, రాష్ట్రకార్యవర్గసభ్యులుకె. సురేందర్‌రెడ్డి, పి. సుబ్బారెడ్డి, జిల్లాఅధ్యక్షులుకె. రాజేందర్‌రెడ్డి, జిల్లాకార్యదర్శిఎస్. ప్రభాకర్‌రెడి, ఉపాధ్యక్షులువెంకట్‌రెడ్డి కార్యవర్గ సభ్యులు పెద్దనర్సింహ్మారెడ్డి, జిల్లాకార్యవర్గం, వివిధ మండలాల, గ్రామాల కమిటీల బికెఎస్ అధ్యక్షులు, కార్యవర్గం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బికెఎస్ జాతీయ అధ్యక్షులు కొండెల సాయిరెడ్డి, పాల్గొన్న నాయకులు, రైతులు

## కిషోర్‌బాబుకు ఘనంగా సన్మానం



ఘనంగా సన్మానించిన డిపిఆర్ఓ స్వర్ణలత, సిబ్బందితదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 6, ప్రభాతవార్త:** ఇటీవల పదవివిరమణపొందిన మేడ్చల్ జిల్లా డిపిఆర్ఓ ఆఫీస్ ఫోటోగ్రాఫర్ కిషోర్ బాబునుడిపిఆర్ఓ(ఇన్‌చార్జి)స్వర్ణలత, సిబ్బంది, సమాచారశాఖ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారి నాగాంజలి, సిబ్బంది ఘనంగ ఆయనను సన్మానించి అభినందించారు. మేడ్చల్ జిల్లాకలెక్టరేట్‌లోని డిపిఆర్ఓ ఆఫీస్‌లో పదవి విరమణపొందిన ఫోటోగ్రాఫర్ కిషోర్‌బాబును ఆయన సేవలను గుర్తించి వారితో పాటు డిపిఆర్ఓ, సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారి, సిబ్బంది వారు, జిల్లాస్టాఫ్‌రిపోర్టర్లు ఘనంగా సన్మానించారు. అయితే ఫోటోగ్రాఫర్ కిషోర్ బాబు రాష్ట్ర స్థాయిలో సమాచార శాఖ నుంచి ఉత్తమ అవార్డును కూడ పొందిన సంగతి తెలిసిందే. రాష్ట్ర స్థాయిలో ఉత్తమఅవార్డును అందుకున్నారనికిషోర్‌బాబుఅందించిన సేవలను పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలోకలెక్టరేట్ ఎఓ రాంమోహన్ పలువురు ఉద్యోగులు, డిపిఆర్ఓ ఆఫీస్ అధికారులు, సిబ్బంది, సమాచారశాఖ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారి నాగాంజలి, సిబ్బంది, పలువురు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు పలువురు పాల్గొని సన్మానించి అభినందనలు తెలియజేశారు.

## గురుకుల్, బస్‌టెర్మినల్ సందర్శన

**ఘట్‌కేసర్, మార్చి 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలోని గురుకుల్ విద్యాసంస్థ, బస్‌టెర్మినల్‌లను గురువారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయాల ప్రాంతీయ సమన్వయకర్త వెంకటేశ్వర్‌రెడ్డి సందర్శించారు. ఘట్‌కేసర్‌లోని గురుకుల్ విద్యాలయాన్ని అభివృద్ది చేసేందుకు నిధులు మంజూరు చేయాలని, జిల్లాపరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను గురుకుల్‌కు తరలించి బస్‌టెర్మినల్‌ను మరింత విస్తరించి అభివృద్ది చేయాలని మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు, జిల్లాకలెక్టర్‌కు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వినతిపత్రాలు అందజేయగా గురుకుల్ పూర్వవిద్యార్థులు వారికి ఉత్తరాలు వేశారు. దీంతో ప్రభుత్వం స్పందించి ఈవిషయాన్ని పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. మేడ్చల్ జిల్లాకలెక్టర్ గౌతమ్ పొట్రుఆదేశాలమేరకుగురుకులాలరీజినల్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి బస్‌టెర్మినల్, జడ్పీహైస్కూల్‌ను సందర్శించిన అనంతరంగురుకుల్ విద్యాసంస్థను పరిశీలించి వివరాలు సేకరించారు.

ఈసందర్బంగా మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ గురుకుల్ చరిత్ర, భూములు, బన్సీలాల్ వ్యాస్ సేవలు, ఆర్యసమాజ్, దేవాదాయశాఖ అధికారుల పనితీరును ఆయనకు తెలియజేశారు. గురుకుల్‌కు 627 ఏకరాలు భూములు ఉండేవని నాందేడ్, మాదాపూర్‌లో కోట్లాది రుపాయల విలువైన భూములు అన్యాక్రాంతం అయ్యాయని, ఘట్‌కేసర్ గురుకుల్ గోడ వద్ద కూడా కబ్జా చేశారని తెలిపారు. గురుకుల్‌లో టీచర్లకు జీతాలు ప్రభుత్వమే ఇస్తుందని, తరగతి గదుల నిర్మాణం కోసం సర్కార్ నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. గురుకుల్ మాత్రం దేవాదాయశాఖ ఆధీనంలో ఉందని ప్రభుత్వం విద్యాశాఖలోకి తీసుకొని గురుకుల్‌ను అభివృద్ది చేయాలని ఆయన కోరారు. మండల మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్బాస్‌అలీ, మాజీ వార్డుసభ్యులు కొత్తకొండ వెంకటేశ్‌లు ఉన్నారు.

## విద్యార్థులు జాగ్రతలు తీసుకోవాలి ఎమ్మెల్యే యాదయ్య



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

**నవాబుపేట మార్చి 6, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో కొనసాగుతున్న కస్తూర్బా ఆశ్రమ పాఠశాలను చెవేళ్ళ ఎమ్మల్యే కాలె యాదయ్య గురువారం సందర్శించారు. ఇటీవల కొందరు విద్యార్థులకు ఎలుకలు కరిచిన విషయం విధతమే ఈనేపథ్యంలోనే ఆయన విద్యార్థులను పరామర్శించారు. ఎలుకల సమస్యను వారినే అడిగి తెలుసుకున్నారు. బాధిత విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో కలియతిరిగి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందు రాకుండా సిబ్బంది ఎప్పటుకప్పుడు తగిన జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేవిధంగా ఎప్పగికప్పుడు తగిన జాగ్రతలు తీసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ పరంగా ఏలాంటి అవసరతలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఆయన అధికారులకు సూచించారు. చెనె ప్రకారం భోజనం అంధించాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్, ఏఎంసీ చర్మన్లు పోలీసు రాంరెడ్డి, గీతాసింగ్, మాజీ చర్మన్ ప్రశాంత్‌గౌడ్, డురెక్టర్లు ఖదీర్, నర్సింహరెడ్డి, సీనియర్ నాయకులు కందాడ నాగిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, యాదవరెడ్డి, బుచ్చన్న, సిద్దారెడ్డి, పాఠశాల ప్రత్యేక అధికారి శ్రీలత, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శంకుస్థాపనలుచేసి చేతులు దులుపుకోవడం సరికాదు బిజెపి నేత శ్రీరాములు అందెల

**మహేశ్వరం, మార్చి6, ప్రభాతవార్త:** ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యత సబితా ఇంద్రారెడ్డికి లేదా అని శ్రీరాములు అందెలమహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని జెన్నాయిగూడ గ్రామంలో మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రావిర్యాల గ్రామానికి సంబంధించిన రెడ్డి, పద్మశాలి, నాయీ బ్రాహ్మణ, యాదవ, గంగ పుత్రులు తదితర కులాలకు ఒకే ప్రదేశంలో భవనాల నిర్మాణాలకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి అదే భూమిలో భవన నిర్మాణాల కొరకు శంకుస్థాపన చేసి అన్ని కుల సంఘాలను నమ్మించి వారి ఓట్లతో ఎన్నికల్లో గెలుపొందారు. తీరా ఇప్పుడు చూస్తే అదే భూమిలో ఈరోజు లెన్స్ కార్ట్ పరిశ్రమ నిర్మాణం కొరకు మంత్రి శ్రీధర్ బాబు భూమి పూజ చేయడం ఏంటని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారిని ప్రశ్నించారు. సబితా ఇంద్రారెడ్డి అవగాహన లోపం వల్ల నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాలు తన హామీలను నమ్మి మోసపోయారని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు అన్ని కుల సంఘాల పక్షాన పోరాడాల్సిన బాధ్యత సబితా ఇంద్రారెడ్డి లేదా అని ప్రశ్నించారు. మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో సబితా ఇంద్రారెడ్డి అన్ని కుల సంఘాలను నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. సబితా ఇంద్రారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలోనే అన్ని కుల సంఘాలకు స్థలాలు కేటాయిస్తూ పట్టాలు ఇచ్చినట్లయితే ఇవాళ ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ భూముల సర్వేలు చేసి వాటి లెక్క ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. .

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్ఐ

**పూడూరు, మార్చి 6, ప్రభాతవార్త :** ఈనెల 8వతేదీన పరిగి కోర్టులో జరిగే లోక్ అదాలత్‌ను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చెన్‌గోముల్ ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కక్షిదారులు లోక్ అదాలత్‌లో రాజీ కుదుర్చుకుంటే ఇరువర్గాలు విజయం సాధించినట్లేనని వివరించారు. పరిగి కోర్టు పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పలు ఘర్షణల్లో కేసులు నమోదు చేసుకొని ఇంతవరకు పరిష్కారంకానివి లోక్ అదాలత్‌లో రాజీద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు. స్నేహభావంతో మెలగడానికి ఈ లోక్ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుందని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అధికారులు స్పందించకుంటే ఆందోళనలు తీవ్రం చేస్తాం

**శంకర్ పల్లి, మార్చి 06, ప్రభాతవార్త:**
గిరిజనుల భూములను ఆక్రమించుకొని వేధింపులకు పాల్పడుతున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపడతామని పలువురు గిరిజనులు హెచ్చరించారు. మండలంలోని కొండకల్ తండావాసులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో గురువారంతో 55వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షలో కూర్చున్న గిరిజనులు మాట్లాడుతూ.. గిరిజనులకు సంబంధించిన 80 ఎకరాల భూమిని బడా వ్యాపారవేత్తలు అక్రమంగా ఆక్రమించుకొని వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. ఈ విషయమై ప్రభుత్వం స్పందించి న్యాయం చేసే వరకు పోరాటం ఆగదన్నారు. గత 55రోజులుగా దీక్షలు చేస్తుంటే పాలకులు ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళనలు మరో రూపంలోకి మారుస్తామని హెచ్చరించారు.

## గంప ప్రవీణ్ హత్య ఎంతో దారుణం

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిగ్భ్రాంతి**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి 6:** శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందిన అమెరికాలాంటి దేశాలు పట్టపగలు భారతీయుల దారుణ హత్యలు జరగడం శోచనీయమని, ఇది ఎంతోదిగ్భ్రాంతి కరమైన విషయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేశంపేట మండల కేంద్రానికి చెందిన తెలుగు విద్యార్థి గంప ప్రవీణ్ ఉన్నత చదువుల కోసం అమెరికా వెళితే అక్కడ దుండగులు ప్రవీణ్‌ను అత్యంత పాశవికంగా గన్‌తో కాల్చి చంపారని ఆందోళన వ్యక్తం చేశారు. జీవితంపై ఎన్నో ఆశలతో ఉన్నత చదువులు చదువుకొని తనకుటుంబాన్ని, గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే క్రమంలో యువత ఉన్నత చదువుల కోసం విదేశాలకువెళితే అక్కడ తెలుగు విద్యార్థుల ప్రాణాలకు గ్యారెంటీలేకుండా పోయిందని ఆవేదనచెందారు. ప్రపంచంలోనే అత్యంత పేరెగించిన అమెరికాలో విద్యార్థులకు రక్షణ లేక పోవడం ఏమిటని ప్రశ్నించారు. గంప ప్రవీణ్ మృతిపట్లతీవ్రంగా స్పందించారు. వారికుటుంబ సభ్యులకు తనప్రగాఢసానుభూమి తెలియజేశారు. ప్రభుత్వం తరుపున గంప ప్రవీణ్ మృతదేహాన్ని రప్పించేందుకు అన్నిఏర్పాటు చూసుకుంటున్నామని, భారతరాయబార సంస్థ ద్వారా మాట్లాడడం జరిగిందని తెలిపారు.

# రిజర్వాయర్ ఏర్పాటులో మాజీ ఎమ్మెల్యే పాత్ర నిల్

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధ్వజం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి6:** షాద్‌నగర్ నియోజకవర్గం లోని లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాత్ర ఏమిటని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రశ్నించారు. పాలమూరు ఎత్తిపోతల పథకంపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడిన తీరు హాస్యాస్పదమనిఎమ్మెల్యే అన్నారు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాటాడుతూ..ఎల్లూరు, ఏదుల, వట్టెం, ఉదండాపూర్ వరకు లిఫ్టులు ఏర్పాటు చేసి అక్కడి వరకే చివరదని చేతులెత్తేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్మీదేవిపల్లికి ఒక్కరూపాయి, తట్టెడు మట్టి కూడా వేయలేదని విమర్శించారు. పదేళ్ల ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అప్పుడు ఏం చేశారని ప్రశ్నించారు. పదేళ్ల అధికారం అనుభవించిన సమయంలో కుర్చీ వేసుకొని కడతానని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కృష్ణా నీటిని ఆంధ్రకు తరలించుకుపోతే ఆయనతోఆలింగనం చేసుకొని, రోజు ఇంటికి వెళ్లి పులుసు తిని రాయలసీమ రతనాల సీమ చేస్తానని ప్రగల్భాలు పలికిన వారని అన్నారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను ఆగం చేసింది ముమ్మాటికీ ఈ జిల్లా మంత్రిగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అని విరుచుకుపడ్డారు. పాలమూరు ఎతిపోతల అంశం, అదేవిధంగా లక్ష్మీదేవిపల్లి విషయంలో మాట్లాడడానికి వారికి సిగ్గుండాలని నిలదీశారు. పైగా గత ఎన్నికల సమయంలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించకపోతే పోటీ చేయనని, ఓట్లు అడగనని సిగ్గు లేకుండా చెప్పిన ఆనాటి పార్లమెంటు సభ్యుడు మన్నె శ్రీనివాస్ రెడ్డి, అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఈసారి ఎన్నికల్లోచిత్తుగా ఓడిపోయారని గుర్తు చేశారు. అధికారంకోల్పోయిన అక్కసుతో ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వాస్తవాలు గ్రహించాలని తెలిపారు. వారుమాట్లాడు తుంటే దయ్యాలు వేదాలువల్లించినట్లు ఉందని, ఉత్తర కుమారులవలె ప్రగల్భాలు పలుకుతున్నారని ఎమ్మెల్యే శంకర్ అన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్